

శనివారం ఉదయం రాజధానిలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయడుని కలుసుకొని పుష్పగుచ్చం అందించి నియోజక వర్గంలోని దీర్ఘకాలిక సమస్యలను వివరించిన వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్, తెలుగుదేశంపార్టీనాయకుడు వేగేశన నరేంద్రవర్మ

మనం అమరావతి

ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 8

ఉద్యాన పంటలకు ఊతం

- సంక్షేమ పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి : కలెక్టర్ కోన

గుంటూరు,జనవరి 6, మనం న్యూస్:

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకలను ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ పిలుపునిచ్చారు. శనివారం వినుకొండ శాసన సభ నియోజకవర్గం నూజెండ్ల మండల కేంద్రంలో జరిగిన 'జన్మ భూమి – మా వూరు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడాతూ.. పెద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలూ పని చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పని తీరు ప్రజలు తెలుసుకునేందుకే ప్రభుత్వం 'జన్మ భూమి –మా వూరు' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని చెప్పారు. గతంలో నాలుగు జన్మ భూమి కార్యక్రమాలు జరుగగా ప్రస్తుతం జరుగుతున్నా అయిదవ జన్మ భూమి కార్యక్రమం పది రోజుల పాటు జరుగానున్దన్నారు. నాలుగు జన్మభూమి కార్యక్రమాలు రోజుకు రెండు గ్రామాలలో జరుగగా, ప్రస్తుత కార్యక్రమం ప్రతి రోజు ఒక్కొక్క గ్రామంలో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక ప్రణాళికను రూపొందించుకుని తదనుగుణంగా కార్యక్రమాలు చేపట్టవలసి ఉందన్నారు. రాష్ట్రంలో ఎ మూల ఎ కార్యక్రమం జరిగినా ముఖ్యమంత్రి సమక్షంలో వున్నా డాష్ బోర్డులో చూస్తారని చెప్పారు. ప్రభుత్వం, ప్రజలు, అధికారులు సహకారంతోనే గ్రామ అభివ ద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. 30 సంవత్సరాల వయస్సు దాటినా ప్రతి మహిళకు మాస్టర్ మహిళా హెల్త్ చెక్ అప్ ఉందని, ఆ కార్యక్రమం ద్వారా ప్రతి మహిళా తమ ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలని అన్నారు. రాబోయే నెల రోజుల్లో స్దానిక శాసన సభ్యులను సంప్రదించి ప్రతి వైద్యాధికారి 30 సంవత్సరాల వయస్సు దాటినా ప్రతి మహిళను వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ శశిధర్ ఆదేశించారు. మహిళల ఆత్మా గౌరవం కోసం ప్రతి కుటుంబం మరుగు దొడ్డిని నిర్మించుకోవాటంతో పాటు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. వినుకొండ నియోజకవర్గాన్ని ఉద్యాన

మిగతా 2లో...



అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అదిస్తూన్న కలెక్టర్ కోన

ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శోభన్‌బాబు నిందితురాలు శ్రీవిద్య

గుంటూరు, జనవరి 06, మనంన్యూస్:

ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను హత్య చేయించిన నిందితురాలిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పేరేచర్ల మండలం పొనుగుపాడుకు చెందిన నల్లబోతు నరేంద్రను ప్రియుడితో కలిసి భార్య శ్రీవిద్య హత్య చేయించిన విషయం విదితమే. ఈ కేసులో ప్రధాన నిందితుడు గొట్టిపాటి వీరయ్యచౌదరితో పాటూ, హత్యకు సహకరించిన గుంజి బాలరాజు, పూజల చౌడయ్యలను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మృతుడి భార్య, ప్రధాన సూత్రధారి శ్రీవిద్యను శనివారం నరసరావుపేటలో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిలకలూరిపేట రూరల్ సీఐ శోభన్‌బాబు వివరాలు వెల్లడించారు. మృతుడు నరేంద్ర ఫిరంగిపురం మండలం పేరేచర్ల లోని షుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుంటాడు. నాలుగేళ్ల క్రిందట తన మేనమామ కుమార్తె శ్రీవిద్యతో వివాహమైంది. అయితే వివాహానికి ముందు నుంచే శ్రీవిద్యకు తన అక్క భర్త గొట్టిపాటి వీరయ్యచౌదరితో వివాహేతర సంబంధం ఉంది. తమ అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉండటంతో, నరేంద్రను హత్య చేయాలని పథకం పన్నారు. గత నెల 19వ తేదిన గొట్టిపాటి వీరయ్యచౌదరి మరో ఇద్దరితో కలిసి మృతుడు నరేంద్రకు మద్యంలో సైనెడ్ కలిపి ఇచ్చి హత్య చేశారు. ఈ కేసును అనుమానాస్పద మృతిగా నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో అసలు విషయాన్ని రాబట్టారు. భార్య శ్రీవిద్య, ప్రియుడు వీరయ్యచౌదరిలు హత్యకు పథకం వేసి అమలు చేసినట్లు తేలింది. ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, భార్య శ్రీవిద్యను అరెస్టు చేశారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయలి

- 9న రాష్ట్రవ్యాప్తంగా తాలూకా కేందాల్ర వద్ద ధర్నా
- ఫిబవ్రరి 10న జిల్లా కేందాల్ర వద్ద ఆందోళన

విజయవాడ, (మనం న్యూస్):

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయలని, లేనిపక్షంలో పభ్రుత్వ ఉద్యోగుల చరితల్రో మరో సాసోపేతమైన ఉద్యమానికి సిద్దపడతామని ఏ.పి ఎన్.జి.ఓ అసోసియేషన్ అధ్యక్షులు పి.అశోక్‌బాబు పభ్రుత్వాన్ని హెచ్చరించారు. శనివారం ఎన్.జి.ఓ మేలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతు రాష్టవ్ర్యాప్తంగా 13 జిల్లాల్లో మూడు లక్షల 46 వేల మంది ఉద్యోగులకు పెన్షన్ అనేది జన్మ హక్కు అని , అది పభ్రుత్వాల భిక్ష కాదని గుర్తు చేసారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, సి.పి.ఎస్ ఉద్యోగులతో ఏర్పాటైన పెన్షన్ సాధన సమితి ఇప్పటికే తొలి అడుగుగా పభ్రుత్వానికి తమ అభిపా్రయాన్ని వెల్లడించదన్నారు. సమితి అధ్వర్యంలో ఈ నెల 9 వ తేదీన రాష్టవ్ర్యాప్తంగా ఉన్న తాలూకా కేందాల్ర వద్ద, అలాగే జిల్లా కేందాల్ర వద్ద ఫిబవ్రరి 10 వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యకమ్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని, జయపద్రం చేయాలని కోరారు. అప్పటికీ పభ్రుత్వం స్పందించని పక్షంలో మార్చి నెలలో ఛలో అసెంబ్లీని నిర్వహించడానికి వెనుకాడ బోమని పభ్రుత్వాన్ని హెచ్చరించారు. అఖిల భారత రాష్ట్ర పభ్రుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్వర్యంలో అన్ని రాష్టాల్ర పభ్రుత్వ ఉద్యోగులతో కలిసి ఛలో పార్లమెంట్ కార్యకమ్రాన్నిచేపడతామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లు..

1. జులై 2018 నుండి అమలులోకి రావాల్సిన 11 వ పి.ఆర్.సి కమీషన్‌ను వెంటనే నియమించాలి.
2. 10వ పి.ఆర్.సి కి సంబంధించిన 10 నెలల బకాయిలను వీలైనంత తొందరగా ఉద్యోగులకు ఇవ్వాలి.
3. బకాయిలు ఉన్న 2 విడతల డి.ఏలను వెంటనే విడుదల చేయాలి.
4. కాంటాక్రు్ట జీతాలు పెంచడానికి వెనువెంటనే చర్యలు తీసుకోవాలి.

ఈ సమావేశంలో ఏ.పి. జె.ఏ.సి జనరల్ సెకట్రరీ ఎన్.చందశ్రేఖర్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, వెస్ట్ కష్ణ్రా జె.ఏ.సి ఛైర్మన్ ఏ.వి ద్యాసాగర్, ఉపాధ్యక్షులు జి.రామకష్ణ్రారెడ్డి, సి.సుబ్బారెడ్డి, వై.పస్రాద్, అమరావతి రాజధాని విభాగ అధ్యక్షులు సి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏ.పి ఎన్.జి.ఓ అసోసియేషన్ అధ్యక్షులు పి.అశోక్‌బాబు

నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కృషి అభినందనీయం



2లో..

ఏసీటీ సేవలు అప్‌గ్రేడ్

విజయవాడ: ఇంటర్‌నెట్ సర్వీస్ ప్రొవైడర్ ఏసీటీ సంస్థ తన సేవలను మరింతగా అప్ గ్రేడ్ చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖతోపాటు మరో రెండు ప్రధాన నగరాల్లో ఎటువంటి అదనపు రుసుము లేకుండానే ఎఫ్‌యూపీ పరిమితిని, రెట్టింపు చేసింది. ఏలూరు, విజయవాడ, గుంటూరు నగరాల్లో మంత్లీప్లాన్ ఏసీటీ సిల్వర్ 150 జీబీ ఎఫ్ యూపీ పరిమితిని 250 జీబీ ఎఫ్ యూబీకి, 20 ఎంబీబీఎస్ వేగాన్ని 30 ఎంబీబీఎస్ కు పెంచింది. ఏసీబీ డైమండ్, ప్లాటినంలో కూడా ఎఫ్ యూపీ, ఎంబీబీఎస్ వేగాన్ని పెంచింది.

టాటా వాహనాలకు ఆరేళ్ల వారంటీ

విజయవాడ: అన్ని రకాల ట్రాక్టర్లు, ట్రయిలర్లు, మల్టీ యాక్సిల్ ట్రక్కులు, టిప్పర్లకు ఆరేళ్ల వారంటీ ఇస్తున్నట్లు టాటా మోటర్స్ కమర్షియల్ హెడ్ గిరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని 20 లక్షల ట్రక్కులు, టిప్పర్లకు ఈ వారంటీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. దేశంలోనిప్రతి 50 కిలీమీటర్లకు ఒక టచ్ పాయింట్ ఉంటుందని, దాదాపు 1800టచ్ పాయింట్లలో ఈ వారంటీ అందుబాటులోఉంటుందని ఆయన చెప్పారు. అలాగే టాటా సురక్ష పథకం ద్వారా ఏడాది పాటు మరమ్మతులు అందుబాటులో ఉంటాయన్నారు. టాటా ఫ్లీట్‌మేన్ కింద వెహికల్ ట్రాకింగ్, జియో ఫెన్సింగ్, ట్రిప్ మేనేజ్ మెంట్ ఇంధనం ఆదా, ఇంధన చోరీ నివారణ, తదితర అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయని పేర్కొన్నారు.

అపోలో 'విన్‌ష్యూర్' ఆవిష్కరణ

విజయవాడ: అపోలో మ్యూనిచ్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ కొత్తగా విన్ ష్యూర్ హెల్త్ వాలెట్ ప్లాన్ ను ప్రకటించింది. జనరల్ హెల్త్ పాలసీల్లో కవర్ కాని హాస్పిటలైజేషన్, ఓపీడీ ఖర్చులను ఈ ప్లాన్ కవరు చేస్తుంది. రిజర్వు బెనిఫిట్ సౌలభ్యాన్ని కూడా కల్పించింది. రెన్యువల్ సమయంలో రిజర్వు బ్యాలెను పై ఖాతాదారులకు ఆరు శాతం బోనస్ ఇస్తుంది. ఇతర ఆరోగ్య బీమా పాలసీల్లో మినహాయించిన నాన్ పేయబుల్ ఐటెమ్స్‌కూ చెల్లింపు చేసుకునే అవకాశాన్ని ఖాతాదారులకు ఇస్తుంది. కాస్మటిక్స్, అల్జీమర్స్ కూడా ఈ పరిధిలోకి రానున్నాయి.

కేఐఎం ఎండీగా కుక్ హున్ షిన్

విజయవాడ: కియా మోటర్స్ ఇండియా ఎండీ.సీఈఓగా కుక్ హున్ షిమ్ నియమితులయ్యారు. దేశంలో, రాష్ట్రంలో పెట్టుబడులను ఈ పర్యవేక్షించనున్నారు. భారత్ లో అభివృద్ధికి ఇప్పటికే కియా 110 కోట్ల డాలర్ల పెట్టుబడి పెడుతోంది. ఈ నేపథ్యంలో నూతన సీఈఓను నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియా కోసం కియా దగ్గర బృహత్తర ప్రణాళికలు ఉన్నాయన్నారు. తాము విభిన్న కార్యక్రమాలు చేపట్టి, దేశాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని ప్రకటించారు.

నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కృషి అభినందనీయం

జిల్లా కలెక్టర్ కోన శశిధర్

వినుకొండ, జనవరి 06, మనం న్యూస్ : ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందించేందుకు సియం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి సహకరిస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో జిల్లా టిడిపి అద్యక్షులు ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు చేస్తున్న సేవలు అభినందనీయం అని జిల్లా పాలనాధికారి శశిధర్ అన్నారు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు శనివారం శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్ళజోళ్ళ పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వి.తో కలసి పాల్గొన్న ఆయన కళ్ళజోళ్ళు పంపిణి చేసిన అనంతరం ప్రసంగించారు. వినుకొండ నియోజకవర్గానికి అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులును కలెక్టర్ అభినందించగా, తమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములై అన్నివిధాల సహకరిస్తున్న కలెక్టర్ కోన శశిధర్‌ను ఎమ్మెల్యే జీ.వి దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ సమీరా షమీమ్‌ఖాన్ మార్కెట్ యార్డు ఛైర్మన్ మాదినేని ఆంజనేయులు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ తుపాకుల కొండలరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన లబ్దిదారులు, శంకర కంటి వైద్యశాల వైద్యులు, శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో రాజమహేంద్రవరంలో జరిగిన

ఎ.పి. పోస్టల్ సర్కిల్ కల్చరల్ మీట్‌లో పొన్నూరుకు ద్వితీయస్థానం



కొప్పుల విజయకుమార్‌ను సన్మానిస్తున్న వివిధ సంఘాల నాయకులు

పొన్నూరు జనవరి 06 మనం న్యూస్ :రాష్ట్రస్థాయి రాజమహేంద్రవరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ కల్చరల్ మీట్‌లో పొన్నూరు పోస్టల్ ఉద్యోగి మరియు ప్రజాసంఘాల సభ్యుడైన కొప్పుల విజయకుమార్, సాంస్కృతిక కార్యక్రమాలు హిందూస్థానీ మ్యూజిక్‌ఫోక్‌లో ద్వితీయ స్థానాన్ని, హిందూస్థానీ మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంటల్, ఫ్లూట్‌లో ద్వితీయ స్థానాన్ని, హిందూస్థానీ మ్యూజిక్ వోకల్ మ్యూజిక్ లైట్‌లలో ద్వితీయస్థానాన్ని సాధించి పొన్నూరుకే ప్రగతి సాధించి, మెమెంటోలు, సర్టిఫికెట్లు సాధించినందుకు ప్రజా సంఘాల ఆద్వర్యంలో అభినందన సభను శనివారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశ్రీ నాజరు కళాక్షేత్రం పొన్నూరు అధ్యక్షుడు, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టి. రాజారావు పాల్గొని సన్మాన గ్రహీత అయిన కొప్పుల విజయకుమార్‌ని శాలువా, పూలమాలలతో సన్మానించి తదనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి కళాకారులను ప్రభుత్వం గుర్తించి, ప్రోత్సహించి, ఆర్థిక, హార్థిక సహకారాన్ని అందించాలని కోరారు. ఇలాంటి వారిని మనం సన్మానించుకోవటం వల్ల క్రొత్తవారికి ప్రోత్సాహాన్ని ఇచ్చినవారమౌతామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక అధ్యక్షులు జి.యస్. రాయల్, కుల నిర్మూలన పోరాట సమితి టి. శ్రీనివాస్, గుడిశెవాసుల సంఘం నాయకుడు బలగాని వెంకటేశ్వర్లు, న్యాయవాదులు బేతాళ ప్రకాష్, హేమంత్, సునిల్ తదితరులు పాల్గొని విజయ కుమార్‌ను అభినందించారు.

రాజధాని రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం సహించం

ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్ధసారధి పలు రోడ్లు, బ్రిడ్జీల పరిశీలన



పనుల వద్ద మాట్లాడుతున్న ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్ధసారధి

గుంటూరు, మనంన్యూస్: రాజధాని అమరావతిలో చేపట్టిన రోడ్ల నిర్మాణంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని, సంబంధిత అధికారులు, సంస్థలపై చర్యలు తప్పవని ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్ధసారధి హెచ్చరించారు. రాజధాని ప్రాంతంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. బోరుపాలెం, శాఖమూరు, కృష్ణాయపాలెం తదితర బ్రిడ్జి పనులు, ప్యాకేజీ 3 రహదారుల నిర్మాణాలను పరిశీలించారు. సదరు రహదారుల నిర్మాణంలో ఆశించిన పురోగతి లేకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను సాగదీయకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



బుద్ధచక్ర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్ధసారధి

వారధి జంక్షన్‌లో బుద్ధచక్ర ప్రాంతం పరిశీలన...

కనకదుర్గ వారధి కూడలిలో ఏడీసీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బుద్ధచక్ర ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. ఈ నిర్మాణం పూర్తయితే రాజధాని ముఖద్వారానికి చక్కటి ఆకర్షణ వస్తుందన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమెతో పాటూ ఏడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ మోజెస్‌కుమార్, ఎస్ఈ సూర్యనారాయణ, డీఈ ఎలెన్గోపను, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకు ఊతం

(మొదటిపేజీ తరువాయి)

పంటల కేంద్రంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నావని, అందులో భాగంగా, ఉద్యాన పంటలను పండించడానికి రైతులు ముందుకు రావాలని ఆయన కోరారు. వెనుకబడిన ప్రాంతమైన పల్నాడు ప్రాంత అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. శాసన సభ్యులు జి.వి.ఎస్ ఆంజనేయులు మాట్లాడుతూ..ప్రభుత్వం చేపట్టిన జన్మ భూమి –మా వూరు కార్యక్రమంలో అందరూ భాగస్వాములై తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వున్నా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అర్హత కలిగిన రైతులకు పట్టాలు అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గర్భిణి స్త్రీలకు సీమంతం నిర్వహించారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి విజయ చందర్, మండల ప్రత్యేక అధికారి ఆది నారాయణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజధాని రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం సహించం

గుంటూరు, మనంన్యూస్: రాజధాని అమరావతిలో చేపట్టిన రోడ్ల నిర్మాణంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని, సంబంధిత అధికారులు, సంస్థలపై చర్యలు తప్పవని ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్ధసారధి హెచ్చరించారు. రాజధానిప్రాంతంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. బోరుపాలెం, శాఖమూరు, కృష్ణాయపాలెం తదితర బ్రిడ్జి పనులు, ప్యాకేజీ 3 రహదారుల నిర్మాణాలను పరిశీలించారు. సదరు రహదారుల నిర్మాణంలో ఆశించిన పురోగతి లేకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను సాగదీయకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.
వారధి జంక్షన్‌లో బుద్ధచక్ర ప్రాంతం పరిశీలన....
కనకదుర్గ వారధి కూడలిలో ఏడీసీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బుద్ధచక్ర ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. ఈ నిర్మాణం పూర్తయితే రాజధాని ముఖద్వారానికి చక్కటి ఆకర్షణ వస్తుందన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమెతో పాటూ ఏడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ మోజెస్‌కుమార్, ఎస్ఈ సూర్యనారాయణ, డీఈ ఎలెన్గోపను, పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమంలో

యం.యల్.ఎ.ని ప్రశ్నించి నిలదీయండి

పొన్నూరు జనవరి 06 మనం న్యూస్ : వెయస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధినేత, ధ్రాన ప్రతిపక్ష నేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో వైయస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎ.పి.యస్.ఆర్.టి.సి.ని ప్రభుత్వంలో విలీనం చేసి, ప్రభుత్వమే పూర్తిగా ఉద్యోగులకు అండదండగా వుండేవిధంగా చేస్తానని ప్రకటించటంహర్షించదగినదిగా వై.యస్.ఆర్.సి.పి. నాయకులు పేర్కొన్నారు. నవరత్నాలు లాంటి పథకాలతో పాటు ఎ.పి.యస్.ఆర్.టి.సి.ని ప్రభుత్వంలో విలీనం చేస్తే రాష్ట్రంలో అన్ని వర్గాలను రాబోయే వై.యస్.ఆర్.సి.పి. ప్రభుత్వం ఆధుకుంటుందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని అన్నారు.

ప్రస్తుతం జరుగుచున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులను తీసికొని వచ్చి వారి చదువులకు ఆటంకాలు కలుగజేస్తూ వారి యొక్క చదువులకు దూరం చేసేకుట్ర జరుగుతుందని ఎక్కువగా ప్రభుత్వపాఠశాలల్లో దళిత, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు చెందిన పిల్లలేనని వారిపట్ల ఈ విధంగా ప్రవర్తింస్తున్నారని వైయస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శిచారు.

2014వ సంవత్సరంలో ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తే ఇంటింటికి ఉద్యోగం ఇస్తామని, బాబు వస్తే జాబు అని ప్రచారంచేసి, అదికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తీసివేసి వారి జీవితాలను రోడ్డుపాలు చేశారు.

జన్మభూమితో ప్రగతిని సాధిద్దాం

క్రోసూరు జనవరి 6,మనంన్యూస్ గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలలో చైతన్యం నింపి మనఊరు మన ప్రణాళికను ఆయా గ్రామ ప్రజల ద్వారానే రూపొందించి అభివృద్ధి పర్చటమే జన్మభూమిమా ఊరు ప్రదాన ఉద్దేశ్యమని మండల అధికారులు, టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఊటుకూరు గ్రామంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు ఎన్ దుర్గేశ్వరరావుజట్టు మరియు టిడిపి నాయకులు పాల్గొన గా,యంపిడిఒ అనురాధ జట్టు మరియు టిడిపి నాయకులు బయ్యవరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ,ఇన్‌ఛార్జి తహశీల్దారు, పార్టీ మండల అధ్యక్షులు సైదా,జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నలజాల సదాశివరావు,రాష్ట్ర మహిళా కార్యదర్శి, ఊటుకూరు గ్రామ సర్పంచ్ వేగుంట రాణి,ఎంపిపి వల్లాల సుభాషిణి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు,పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల సంతోషం వారి ఆరోగ్యంతోపాటు అందరినీ సంతృప్తి పర్చే విధంగా వారి జీవితాలకు భద్రతను కల్పిస్తూ పేదల జీవితాలకు ప్రభుత్వం భరోసా ను కల్పించటం జరుగుతుందని ప్రజలకు తెలియపర్చారు. గత ప్రభుత్వాలు అరకొరగా ఇచ్చే వాటన్నింటికీ ఐదు రెట్లు పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సంక్షేమపథకాలను ఏర్పాటు చేయటం జరిగితుందన్నారు. రైతు రుణమాఫీతో అప్పుల బారి నుండి రైతులకు విముక్తి కలిగించి,వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చింద న్నారు. పసుపు,కుంకుమ క్రింద ప్రతి పోదుపు సంఘాల మహిళలకు రూ.10,000/లను అందించి ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్న సంకల్పంతో ప్రభుత్వం వారికోసం అనేక కార్యక్రమాలను చేపట్టం జరిగింద న్నారు.వారి ఆదాయం పెంపు కోసం బ్యాంకురుణాలతోపాటు, స్త్రీనిధి ద్వారా పలు వ్యాపారాలు నెలకొల్ప టానికి రుణాలను అందించటం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ భరోసాక్రింద సామాజిక,వితంతు, వికలాంగుల పెన్షన్‌లను అందించటం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా నిరుపేదల సొంతిం టికలను సాకారం చేయటం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని తపన పడుతున్న మన రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబుకు మనం అండగా ఉండి భరోసా కల్పించాలన్నారు.పంటకుంటలు,నీటికుంటలు,చెరువుల అభివృద్ధి,జలసిరి,అంగన్‌వాడికి సొంత భవనాల ఏర్పాటు. గ్రామాల లో సిమెంట్ రోడ్లవంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయటమే ఈ జన్మభూమిమా ఊరు కార్యక్రమ ఉద్దేశ్యమని తెలియజేశా రు.స్దానిక శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ సహాయ,సహకారాలతో మండల అభివృద్ధిలో దూసుకు పోతుందని తెలిపారు.ప్రభుత్వ పరమైన మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందించటం జరిగింది. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో సూపర్వైజర్లు శివపార్వతి, ఇమాంబిల సమక్షంలో ఘనంగా సీమంతాలు నిర్వహించారు.ఊటుకూరు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ అక్కడకు విచ్చేసిన వారందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో అనుముల వెంకట్రామిరెడ్డి, నలజాల కోటేశ్వరరావు,కొండవీటి శ్రీనివాసరరావు, వేగుంట సురేష్,శివ న్నారాయణ, బయ్యవరం సర్పంచ్ జొన్నలగడ్డ రమణ,ఎంపిటిసి బంకా నాగేశ్వరరావు, బొల్లెపల్లి రోశయ్య, దుద్దుల యోహాను, టి.వసంత్, జి రాజశేఖర్, చిల్కా విజయపాలు మరియు గ్రామ,మండల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మురికికూపంగా మారిన పంచాయితీ రోడ్లు పట్టించుకొని అధికారులు



బెల్లంకొండ, జనవరి 6, (మనంన్యూస్); మండలంలోని మాచాయపాలెం గ్రామనడ్డిబోడ్డులో ఉన్న మొయిన్ గ్రావెల్‌రోడ్డుపైన మురుగునీరు చేరడంతో విధ్యార్థి,విధ్యార్థినీలు బండెడు పుస్తకాలతో వెళ్ళాలంటే రోడ్డుపైన ఉన్న మురుగునీటిలోనుండే వెళ్ళాల్సి వస్తుందని, దుర్వాసన వెదజిమ్ముత్తు, జారుతుందని తెలిపిన ఇప్పటికి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తపరిచారు, ఒకవైపు ఏమ్యేల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పల్లెటూర్లును ఆభివృద్ధి చేయాలంటే సిసిరోడ్లు ముఖ్యమని గొంతుచించుకొని చెబుతుంటే ఆధికారులు సర్పంచ్‌లు ప్రభుత్వ మాటలను ఉల్లంఘిస్తున్నారని గ్రామస్థులు, విధ్యార్థి, విధ్యార్థినీలు ఆవేదన వ్యక్తంచేశారు, ఇకనైనా ఉన్నత స్థాయి ఆధికారులు స్పందించి వెంటనే సి.సిరోడ్లు వేసేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతూన్న ఎస్పీ అప్పలనాయుడు

శావల్యాపురం, జనవరి 06, మనం న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా రూరల్ ఎస్పీ అప్పలనాయుడు అన్నారు. శావల్యాపురం మండల కేంద్రంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలని, ఉన్నత శిఖరాలకు ఎదిగినా పుట్టిన గడ్డను మరువకూడదన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

వినుకొండ, జనవరి 06, మనం న్యూస్ : పట్టణంలోని మార్కాపురం రోడ్డులో గల గాయత్రీ వెంచర్ నందు ఈ నెల 7వ తేది ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు గాయత్రీ వెంచర్ ప్రోప్రైటర్ యు.రాజు అన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేయటంతో పాటు బహుమతులు పొందే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. పట్టణంలోని పలు ప్రాంతాల నుండి ముగ్గుల పోటీలు జరుగు ప్రాంతానికి బస్సులను ఏర్పాటు చేశామని, ప్రధమ బహుమతిగా రూ. 5వేలు, ద్వితియ, తృతీయ బహుముతులు రూ. 3వేలు, రూ.2వేలు కన్సోలేషన్ బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అక్రమ రౌడీషీట్‌లను ఎత్తివేయాలి



వినతి పత్రం అందిస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి, జనవరి 06, మనం న్యూస్ : గరికపాడు వైసిపి కార్యకర్తల పై నమోదు చేసిన అక్రమ రౌడీషీటలను తొలగించాలని నియోజకవర్గ వైసిపి కన్వీనర్ బొల్లా బ్రహ్మనాయుడు జిల్లా రూరల్ ఎస్పీ సిహెచ్. అప్పలనాయుడును కోరారు. మండల కేంద్రమైన బండ్లమోట్టు పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీతో మీ ఎస్పీ కార్యక్రమంలో రూరల్ ఎస్పీకి బొల్లా బ్రహ్మనాయుడు వినతి పత్రం అందించారు. అధికార పార్టీవారు బనాయించిన కేసులకు అనుగుణంగా నమోదు చేసిన రౌడీషీట్‌లను ఎత్తివేయాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో కర్నాటి చెన్నకేశవరెడ్డి, గోవిందు నాయక్, గురవయ్య, అచ్చిరెడ్డి, పుల్లారెడ్డి, బాలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంతూర్ సంక్రాంతి సంబరాల విజేతలకు బహుమతులు

క్రోసూరు జనవరి 6, మనంన్యూస్..సంక్రాంతిని పురస్కరించుకుని సంతూర్ కంపెనీ సౌజన్యంతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగింది.మండల కేంద్రం క్రోసూరులో వేనుగోపాలస్వామి దేవాలయంలో శనివారం శ్రీ వాసవికన్యకాపరమేస్వరి అమ్మవారి దేవస్థాన కమిటీ మరియు సమరసత సేవా ఫౌండేషన్ వారు సంయుక్త ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగింది.ఈ పోటీలలో వివిధ గ్రామాలకు చెందిన 24 మంది మహిళలు పాల్గొన్నారు. శ్రీమతి ఆమంచి రాజ్యలక్ష్మి(వేల్పూరు), శ్రీమతి కొత్త విజయలక్ష్మి(ఎపి ఆర్యవైశ్య సంఘం ఆదనపు ప్రధాన కార్యదర్శి, సత్తెనపల్లి), శ్రీమతి కందిమళ్ళ రజిని(కోనూరు) శ్రీమతి చేపూరి ప్రమీలా రాణి(మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సత్తెనపల్లి) ఈ పోటీలకు న్యాయనిర్ణేత లుగా వ్యవహరించటం జరిగింది. ప్రధమ బహుమతిని గుంటూరుకు చెందిన శ్రీమతి పింగళి భాగ్యలక్ష్మి కైవసం చేసుకోగా,ద్వితీయ బహుమతిని క్రోసూరుకు చెందిన శ్రీమతి సూరే వెంకటనాశివరంజని దక్కించుకుంది. తృతీయ బహుమతిని శ్రీమతి ములుగూరు లీలావతిలు గెలుపొందారు. శ్రీమతి కొత్త రత్నకుమారి, శ్రీమతి చామర్తి శకుంతల,శ్రీమతి యుద్దనపూడి జ్యోతి, శ్రీమతి ఉల్లంగుల పుష్పావతి ప్రత్యేక బహుమతులను గెలుచుకున్నారు.పోటీలో పాల్గొన్న మిగతా17మంది మహిళలకు సాధారణ బహుమతులని ఇవ్వటం జరిగిందని కమిటీవారు తెలిపారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా క్రోసూరు సబ్‌ఇనస్పెక్టర్ పి.సురేష్, భారతీయ స్టేట్‌బ్యాంకు క్రోసూరు శాఖ మేనేజర్ శ్రీమతి దేబారతిగోష్‌లు పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు. విశిష్ట అతిధులకు కమిటీవారు చిరు సత్కారము చేయటం జరిగింది. ఈ పోటీలను తిలకించుటకై వచ్చిన సుమారు 100మందికి సాధారణ బహుమతులను ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట ప్రభాకరరావు, తొమ్మండ్రు నాగేశ్వరరావు, కొడవటికంటి ఆదినారాయణ శర్మ, సిద్ది కామేశ్వరాచారి,కర్నాటి కృష్ణారావు,కట్టమూరి అప్పారావు,చుండూరు రామకోటేశ్వరరావు, గడ్డిపాటి స్వర్ణకుమారి,పోతురాజు శ్రీనివాసరావు(పట్టీల),సంతూర్ కంపెని ప్రతినిధులు రూరల్ జె.యస్.ఒ ఏ గణేష్, హర్ష ఏజన్సీస్ పి.ఏడుకొండలు, శాఖమూరి వెంకటేశ్వరరావు తదితరులు హాజరైనారు.

కన్నుల పండుగగా పాటిబండ్ల తిరునాళ్ల వేడుకలు

పెదకూరపాడు జనవరి 6 మనం న్యూస్: : ముగ్గురు రాజుల తిరునాళ్ల పాటిబండ్ల గ్రామంలో శనివారం కన్నుల పండుగగా జరిగింది. క్రైస్తవుల ఆరాధ్యదైవం అయిన క్రీస్తు జననాకి పురస్కరించుకొని తూర్పు దేశపు జ్ఞానులు చుక్కను కనుగొని పశువుల పాకకు చేరుకొని సాంబ్రాని అందిస్తూ తిరునాళ్ల జాతరను పాటిబండ్లలో వంద సం.లుగా జరుపుతున్నారని స్థానిక పెద్దలు తెలిపారు. అనంతరం బాణ సంచాతో ఊరేగింపుతో గ్రామమంతా పర్యటిస్తారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ జి. నాగేశ్వరరావు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసామని అన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరునికి మంత్రి 'దేవినేని' పూజలు



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న మంత్రి దేవినేని తదితరులు

ముదినేపల్లి, జనవరి 6: మండలంలోని సింగరాయపాలెంచేవూరుపాలెం సెంటరులో కొలువై ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరాయపాలెంలో 5వ విడత జన్మభూమిలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి దేవినేనికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, ఆలయ ఛైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, ఆలయ అధికారులు తదితరులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం దేవినేని స్వామివారిలో పుట్టలో పాలుపోసి పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి దేవినేనికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందించి స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు.

సైన్స్ వర్కింగ్ మోడల్‌కు ప్రథమస్థానం



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట జనవరి 6, మనం న్యూస్: జగ్గయ్యపేట బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు మోహనకృష్ణ, మోహనస్వరాజ్ లు తయారు చేసిన సైన్స్ వర్కింగ్ మోడల్ రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించింది. హైదరాబాద్‌లో జరిగే జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిమిషన్‌లో ప్రదర్శించడానికి అర్హత సాధించినందుకు విద్యార్థులను, వారికి మార్గదర్శకత్వాన్ని అందించిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పి.వి.నాగ రాజులను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, ప్రధానోపాధ్యాయులు కె.జ్యోతి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

సహాయనిధి చెక్కు అందజేత



గన్నవరం: (మనం న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కోట్లాది రూపాయల ఆర్థికసహాయాలు మంజూరు చేయిస్తూ శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ ఎందరో నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని ఎం.పి.పి. వట్రా కవిత అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2.50.000 చెక్కును వారిరువురు బాధితుని కుటుంబసభ్యులకు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో అందించారు. సుబ్బారావు గుండె సంబంధిత వాధితో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్ళగా అతనికి కిడ్నీ సంబంధిత వ్యాధికి కూడా గురైనట్లు వైద్యులు ధృవీకరించారు. చికిత్సకు రూ.2,50,000 ఖర్చు అవుతుందని వైద్యులు స్పష్టం చేయడంతో పేదరికం వలన వైద్యం చేయించుకోలేని స్థితిలో ఎం.పి.పి. వట్రా కవిత ద్వారా శాసనసభ్యులు వంశీని కలిసి పరిస్థితి వివరించారు. వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2,50,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. చెక్కు పంపిణీ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెల్లి నాగరాజు, సీనియర్ నాయకులు గుర్రం చెంచయ్య బెజవాడ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో పోటీలు

విజ్ఞాన్‌లో వైభవంగా ప్రారంభమైన మహోత్సవం



బాస్కెట్‌బాల్ పోటీలో తలపడుతున్న వివిధ కళాశాలల విద్యార్థులు



పరుగు పందెం పోటీలలో పాల్గొన్న విద్యార్థులు



త్రోబాల్ పోటీలలో పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థినులు

పొన్నూరు జనవరి 06 మనం న్యూస్ : విజ్ఞాన్ యూనివర్సిటీలో క్రీడా మహోత్సవం, యువతోత్సాహం అంబరాన్ని తాకింది. ఒవిజయం తాలూకు కేరింతలతో దిక్కులన్నీ పుక్కుటిల్యాయి. మైదానాలన్నీ రంగులమయం. మువ్వన్నెల జెండాల రెపరెపలు అతి పెద్ద క్రీడాసంబరం చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో వచ్చివాలింది. విజ్ఞాన్ ఉత్సవ్ మరోసారి ఆటల మైదానంలో తన ముద్ర చాటుకుంది. దేశవ్యాప్తంగా వందలకుపైగా యూనివర్సిటీలు, కళాశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. ఆయా క్రీడాంశాల్లో తమ సత్తా చాటారు. క్రీడాకారులకు జాతీయస్పూర్తి ముఖ్యమని అర్జున, ద్రోణాచార్య అవార్డుల గ్రహీత, వాలీబాల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు అరికిపూడి రమణరావు తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివిర్సటీలో శుక్రవారం విజ్ఞాన్ మహోత్సవ్ సంబరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా మందకుపైగా యూనివర్సిటీల నుంచి 2 వేల మందికిపైగా విద్యార్థులు తరలివచ్చారు. మహోత్సవ్ తొలి విడతలో భాగంగా క్రీడాంశాలపై పోటీలు మొదలయ్యాయి. క్రీడా పోటీలు శుక్ర, శనివారాల్లో కొనసాగనున్నాయి. తొలిరోజు కార్యక్రమానికి అరికిపూడి రమణరావు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన విద్యార్థులు చదువులు, ఉద్యోగాలు సాధించడంలో మంచి ప్రగతి పథంలోనే ఉన్నారని తెలిపారు. అయితే నేటి తరం విషయంలో ఓ అంశం ఎంతగానో ఆందోళన కలిగిస్తోందన్నారు. మంచి ఆరోగ్యం యువతకు దక్కడంలేదని తెలిపారు. కీలకమైన ఆరోగ్యం విషయంలో వారికి చిన్నవయసు నుంచే అవగాహన కల్పి,చాలని సూచించారు. బీపీ, మధుమేహం వంటి రోగాలు యుక్తవయస్సులోనే వస్తుండటం భయాందోళణకు గురిచేస్తోందన్నారు. యువత చదువుతోపాటు క్రీడలలోశినూ రాయించాలని, క్రీడల వల్ల ఆరోగ్యం పదిలంగా వుంటుందని ఆయన పేర్కొన్నారు. కబాడీ, క్రికెట్, బ్యాట్‌మింటన్ వంటి క్రీడల్లో మన దేశం ప్రపంచ స్థాయిల్లో సత్తాచాటతానికి సామర్థ్యంతో కూడిన శిక్షణ తీసుకోవటమేనని ఆయన తెలిపారు.

క్రీడలతో వత్తిడి దూరం:

ఆదాయపన్నుల శాఖ ప్రదాన కమీషనర్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక, మానసిక వత్తిడులను దూరం చేసుకోవచ్చని పేర్కొన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అదినేత డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ యువత అధిక సంఖ్యలో మధుమేహ వ్యాధి భారిన పడుతున్నట్లు ఇటీవల సర్వేలు స్పష్టం చేస్తున్నాయని, దీనికి ప్రధాన కారణం శారీరక శ్రమ తగ్గటమేనని ఆయన పేర్కొన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చునని ఆయన తెలిపారు. గత 15 సంవత్సరాలుగా క్రీడా మహోత్సవాలను తమ యూనివర్సిటీలో జరుపుతున్నట్లు తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనే విధంగా ప్రణాళిక సిద్దంచేస్తున్నామని తెలిపారు. విజ్ఞాన్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని సమస్యలకు పరిష్కార మార్గం క్రీడలేనని నెల్సన్ మండేలా తెలిపారని ఆయన చెప్పారు. క్రీడల ద్వారా మర్యాద ఇవ్వడం, అపజయాల్ని స్వీకరించటం, గెలుపును ఆశ్వాదించటం వంటి విలువైన లక్షణాలు అలవడతాయని ఆయన పేర్కొన్నారు.

నేడు కరణం మల్లేశ్వరి రాక:

మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ రోజు ఒలంపిక్ పథక విజేత కరణం మల్లేశ్వరి రానున్నట్లు నిర్వహకులు తెలిపారు. శనివారం వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్, టెన్నీకాయిన్, కబడ్డీ, చెస్, క్యారమ్, టేబుల్ టెన్నీస్, అదెలటిక్స్ తదితర అంశాలలో అంతర్జాతీయ వసతులతో పోటీలు జరుగుతాయని వారు తెలిపారు.

అంతర్జాతీయ ఫుట్‌బాల్ టోర్నీ:

మహోత్సవ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీలో అంతర్జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు జరుగుతున్నాయని దీనికి 8 దేశాల నుండి జట్లు పాల్గొంటాయని ఆయన తెలిపారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు:

మహోత్సవ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, విద్యార్థులను ఆకట్టుకున్నాయి. మొదట క్రీడా జ్యోతిని వెలిగించి అతిధులు ఆటలను ప్రారంభించారు. మార్చ్‌ఫాస్ట్ పలువురిని ఆకట్టుకొంది. శాంతి కపోతాలు, బెలూన్‌లు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులను విజ్ఞాన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఈ.సి. డాక్టర్ యం.వై.యస్. ప్రసాద్, మహోత్సవ కన్వీనర్ విధు కాంత్రుత్, అన్ని విభాగాల డీన్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కరణ

జిల్లా రూరల ఎస్వీ అప్పలనాయుడు

బొల్లాపల్లి, జనవరి 06, మనం న్యూస్ : ప్రజలతో మమేకమై అక్కడున్న సమస్యలను పరిష్కరించటమే ధ్యేయంగా మీతో మీ ఎస్పీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, అందుకు ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నట్లు గుంటూరు జిల్లా రూరల్ ఎస్పీ సిహెచ్. అప్పలనాయుడు అన్నారు. బొల్లాపల్లి మండల కేంద్రంలోని బండ్లమోటు పోలీసు స్టేషన్‌లో శనివారం నిర్వహించిన మీతో మీ ఎస్పీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రికార్డుల పరిశీలన అనంతరం ప్రజల నుండి వచ్చే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలలో మీతో మీ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని, అందులో భాగంగానే బొల్లాపల్లిని ఎంచుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్నా, పరిష్కారానికి చొరవ చూపుతామని, తెలిపిన ఆయన రోడ్డు మార్గం లేని ప్రాంతమైన లక్ష్మీపురం తండాకు ద్విచక్రవాహనం పై వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటో సౌకర్యం, వ్యక్తిగత మరుగుదొడ్లతో పాటు, మౌళిక వసతులు, జీవన విధానాలు వంటి విషయాలను అడిగి తెలుసుకున్న ఆయన సంబంధిత అధికారులను సంప్రదించి రవాణా మార్గంతో పాటు జీవన విధానానికి అనుకూలమైన వసతులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. అనంతరం మండలంలోని బండ్లమోటును సందర్శించిన ఆయన గతంలో నక్సల్స్ పేల్చివేసిన పోలీసు స్టేషన్ పరిసరాలననను పరిశీలించారు. అనంతరం దుర్గి, మాచర్ల, గురజాల ప్రాంతాలతో పాటు ప్రకాశం జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అదుపులోకి తీసుకొని ఆయా స్టేషన్‌ల పోలీసులు ఎస్పీ ముందు హాజరుపరిచారు. కార్యక్రమంలో డిఎస్పీ కె.నాగేశ్వరరావు, రూరల్ సిఐ కోటేశ్వరరావు, ఎస్సైలు విజయ్ చరణ్, పట్టాభిరామయ్య, మండల నాయకులు, ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

సంక్రాంతి పండుగను సంతోషంగా చేసుకోండి

ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల రూరల్ జనవరి 6 మనంన్యూస్ :ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందిస్తున్నారని, గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ నాయుడు అన్నారు. శనివారం బాపట్ల పట్టణం 20వ వార్డులోని కాకుమాను భావన్నారాయణ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన జన్మభూమిమ ఊరు కార్యక్రమానికి ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లీశ్వరి,వైస్ ఛైర్మన్ లేళ్ళ రాంబాబు పార్టీ నాయకులతో కలసిచంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొవాలన్నారు. బాలికా విద్యను ప్రోత్సహిస్తు రూ.79.53 కోట్ల వ్యయంచేసి బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. జన్మభూమి కార్యక్రమాల పట్ల ప్రజలు పూర్తి అవగాహనతో హాజరౌతున్నారని అధికారులు ఇంకా శ్రద్ధతీసుకొని పనిచేయలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తున్న సంక్షేమ పథకాలను సవివరంగా తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గా ప్రజలు, జన్మభూమి సభల్లో పల్గొని తమ సమస్యలను పరిష్కారించుకోవాలన్నారు.మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లీశ్వరి పట్టణంలోని అన్నివార్డులతోపాటు 20వ వార్డులో సిమెంట్ రోడ్డులు మురుగుకాలువల నిర్మాణంతోపాటు రూ. 20 లక్షలు ఖర్చుచేసి కాకుమాను భావన్నారయాణ గంథ్రాలయం,కమ్యూనిటీ హాల్ నిర్మించామన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో ఈ ఏడాది మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు.మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ తన వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించి, వితంతులు ,వికలాంగులు,వృద్ధులకు ఫించనులు, రేషన్ కార్డులు అందించిన ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట కృష్ణయ్య, డి.ఈ. సాంబశివరావు, టి.పి.ఓ రమణమూర్తి తెదేపా జిల్లా కార్యదర్శి తోటనారాయణ, పట్టణ మండల అధ్యక్షుడు తానికొండ దయాబాబు,కావూరి శ్రీనివాసరెడ్డి,మహిళ నాయకురాలు గిరిజరాణి, కోఅప్షన్ మెంబర్ ,న్యాయవాధి నాగమోహిణి,వార్డెన్ లక్ష్మి, పట్టణ సి.ఐ వినయ్ కుమార్, వెట్నరీ డాక్టరు కృష్ణప్రసాద్, దేశరాజు వెంకటరమణబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు తాటికొండ సాయిరామ్, నాగరాజు, చేజర్ల సతీష్ ,కొటికలపూడి సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచూసిన అంగన్‌వాడీల పోషకాహార ప్రదర్శనను ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రారంభంచి , పరిశీలించారు.ఆరోగ్య చికిత్స కేంద్రం,ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.



ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సిసిఎల్ సెక్రటరీ బి రామారావు



పరిశుభ్రత ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సిసిఎల్ సెక్రటరీ బి రామారావు

నందిగామరూరల్, జనవరి 6, మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటుందని, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించేందుకు 5వ విడత జన్మభూమి దోహద పడుతుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సిసిఎల్ సెక్రటరీ, జన్మభూమి నియోజకవర్గ పరిశీలకులు బి రామారావు పేర్కొన్నారు. మండలంలోని అంబారు పేట గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సిసిఎల్ సెక్రటరీ బి రామారావులు పాల్గొన్నారు. సిసిఎల్ సెక్రటరీ బి రామారావు మాట్లాడుతూ జన్మభూమిలో ప్రతి గ్రామంలోని సమస్యలు పరిష్కరించేందుకు దోహద పడుతుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రధానంగా రోడ్లు, తాగునీరు, సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత విధానం పాత పద్ధతులు పోవాలని, ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి వాడాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన చెంబు శవయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ ఎస్ శ్రీరామకృష్ణ, ఎంపిడిఓ సుమమాలిని, సిఐ పివి రమణ, మార్కెట్‌యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు(బుజ్జి), ఐలపోగు బాగ్యలక్ష్మి, నాగేశ్వరరావు, కమ్మసాని శ్రీను , ఎస్ఐ సురేష్, ఐసిడిఎస్ అధికారులు, వైద్యులు కాపా భానుప్రసాద్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



అంబారుపేటలో ఉచిత వైద్య శిబిరం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

జన్మభూమిలో ఉచిత వైద్య శిబిరం:

జన్మభూమి సందర్భంగా అంబారుపేట, ఐతవరం గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు కాపా బానుప్రసాద్ వైద్య సేవలు అందించారు. సిబ్బంది పలువురిని పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. వైద్యులు భానుప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తుందని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, జన్మభూమిలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకుని వైద్య సేవలు పొందాలని భానుప్రసాద్ పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

శావల్యాపురం, జనవరి 06, మనం న్యూస్ : మండలంలోని ముండ్రువారిపాలెం, చినకంచర్ల గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుండి రేషన్ కార్డులు, పించన్‌లు, ఇళ్ళ స్థలాలు, తదితర సమస్యల గురించి అధికారులకు అర్జీలను అందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కోటేశ్వరరావు నాయక్, ఎంపిడివో, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాలల పాలెంలో...

వినుకొండ మండలంలోని జాలలపాలెం గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలు ప్రజలు పలు అర్జీలను అందించారు. సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఇవోపిఆర్డీ లీలీపుష్పం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆమె ప్రభుత్వ సంక్షేమ పదకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించి, ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కొల్లి పాపమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

మండలంలోని మేళ్ళవాగు, గరికపాడు గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తహశీల్దార్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులు దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై పట్టాభి రామయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువత దేశానికి గొప్ప సంపద

మలినేని ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



హాస్యనటుడు జెన్నీని సన్మానిస్తున్న పాలక మండలి సభ్యులు

గుంటూరు, మనంన్యూస్: భారతదేశానికి యువత గొప్ప సంపద అని, యువత తలుచుకుంటే దేశం అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలుస్తుందని ప్రముఖ హాస్యనటుడు జనార్ధనరావు (జెన్నీ) అన్నారు. గుంటూరు సమీపంలోని మలినేని పెరుమాళ్లు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, యువత కష్టపడి చదివి జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. మరోఅతిధి, గుంటూరు డీఎస్పీ గోలి లక్ష్మయ్య మాట్లాడుతూ, విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి కళాశాల పాలక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ మలినేని పెరుమాళ్లు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు, ప్రొఫెసర్ జంపని కిశోర్‌బాబు, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

వావిలాల ఆధ్వర్యంలో జాబ్‌మేళా



మాట్లాడుతున్న వావిలాల సత్యం



హాజరైన నిరుద్యోగ యువతీ యువకులు

గుంటూరు, మనంన్యూస్: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వావిలాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు వావిలా సంస్థ అధ్యక్షుడు వావిలాల సత్యం అన్నారు. సత్తెనపల్లిలో వావిలాల సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాకు ప్రముఖ ఔషదతయారీ సంస్థ హెటెరో డ్రగ్స్, స్కీమాక్స్‌టెక్నాలజీస్ ప్రతినిధులు తరలివచ్చారు. సుమారు 250 మంది నిరుద్యోగ యువతీయువకులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వివిధ దశల్లో జరిగిన పరీక్షల అనంతరం 23 మందికి ఆయా సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా వావిలాల సత్యం మాట్లాడుతూ, సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో జాబ్‌మేళాలు నిర్వహించి ఎందరికో ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి గౌతమ్, కోఆర్డినేటర్ కొత్త రామకృష్ణ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి

గుంటూరు, మనంన్యూస్: విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి, ఇతరులను చైతన్యవంతుల్ని చేసేందుకు కృషి చేయాలని హ్యాపెన్ టీఐ సంస్థ కోఆర్డినేటర్ రవికుమార్ అన్నారు. మండలంలోని నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు హ్యాపెస్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాణాంతక వ్యాధి ఎయిడ్స్‌ను నివారించేందుకు అనుసరించాల్సిన మార్గాలను విద్యార్థులకు వివరించారు.

ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సిపి నిరంతరం పోరాటం చేస్తుంది

సామినేని ఉదయభాను

వత్సవాయి జనవరి 6 మనం న్యూస్: మండలంలోని కంభంపాడు గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నవ్యాంధ్రకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి విజయవాడ పార్లమెంటరీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని, గ్రామంలోని ప్రతిఇంటికి వెళ్లి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల కరపత్రాలను అందజేశారు. గ్రామానికి చెందిన పలువురు కార్డులు, ఫించన్లు, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు రాకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్నారని ఉదయభాను ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సుమారు అర్హులైన 86 మందికి ఫించన్లు ఇవ్వకుండా జన్మభూమి కమిటీ సభ్యులు వివక్ష చూపుతున్నారని, కావున ఈ నెల 8వ తేదీన విజయవాడలో వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామములో పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, గ్రామసర్పంచ్ వేమిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరి వేల్పుల శ్రీను, రఘురామారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి రాయల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.


పల్లెనిద్రలో పాల్గొన్న వైసిపి నేతలు

గ్రామసమస్యలు లిఖితపూర్వకంగా అందజేయాలి

కోఆర్డినేటర్ శ్రీనివాసరావు

జగ్గయ్యపేట జనవరి 6 మనం న్యూస్: మండలంలోని వేదాద్రి గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో పర్యటించి అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ కార్డుల లబ్దిదారులను కలిసి ప్రభుత్వం అందజేసే అన్ని సౌకర్యాలు అందుతున్నాయానా లేవా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా అందజేయాలని కోరారు. ఇందులో ఎ.డబ్ల్యు.డబ్ల్యు. డ్వాక్రా, హెల్త్, ఐ.కె.పి ప్రతినిధులు గ్రామప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా చెంబు చనిపోయింది-ఆత్మగౌరవం బతికింది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి విద్యార్థులతో కబడ్డీ, ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో జన్మభూమి కోఆర్డినేటర్ పులి శ్రీనివాసరావు, సి.హెచ్.మాధవి, ఉపాధ్యాయులు సుగుణ కుమారి, తాయారు, రూపావాణి, వెంకట్రావు, వి.ఆర్.వో ప్రకాశరావు, ఎ.ఎన్.ఎమ్ శివమాధవి, అన్నపూర్ణ, జి.ఈశ్వరమ్మ, నాగమణి, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.


వివిధ వేషధారణలో విద్యార్థులు

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సిఐ

జగ్గయ్యపేట రూరల్ జనవరి 6 మనంన్యూస్: గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలు ఐక్యతను చాటుతాయని, క్రీడాకారులు గెలుపు, ఓటమి లతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని జగ్గయ్యపేట సిఐ జయకుమార్ అన్నారు. మండలంలోని షేర్‌మహమ్మద్‌పేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్యమండలిల సంయుక్త ఆధ్వర్యంలో ''సంక్రాంతి ఆటలు-యువజన మైత్రికి బాటలు'' అనే నినాదంతో గ్రామస్థాయిలో నిర్వహించే ఆటల పోటీలలో భాగంగా శనివారం క్రికెట్ పోటీలను సిఐ జయ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటువంటి క్రీడలు నిర్వహించడం ఆనందదాయకమని ఈ క్రీడలు నిర్వహించడం ద్వారా యువత కోడిపందాలు, జూదం వంటి వైపు వెళ్ళకుండా ఇవి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఎస్.ఐ సోమేశ్వరరావు, ప్రజాసంఘ నాయకులు కె.రవికుమార్, ఎస్.రామనాధం, ఎస్.నాగమణి, షేక్ గౌస్‌మీయా, పి.నాగరాజు, కె.రామకృష్ణ, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వరిపంట దగ్ధం


దగ్ధమైన వరిపంటను పరిశీలిస్తున్న ఉదయభాను

వత్సవాయి, జనవరి 6, మనం న్యూస్: మండలంలోని పాతవేమవరం గ్రామానికి చెందిన కౌలు రైతు మద్దెల వెంకయ్యకు చెందిన వరి పంట శుక్రవారం రాత్రి అగ్నికి ఆహుతయింది. రైతు ఇటీవల ఒక ఎకర న్నర పొలాన్ని కౌలుకు తీసుకొని వరిపంటను పండించారు. ఆ పంటను గూడుకు వచ్చిన సమయంలో అనుహ్యంగా తగలబడిపోయింది. ఇది గమనించిన స్థానికులు మంటలను అర్పడానికి ప్రయత్నం చేసి అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయగా హుటాహుటిన ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అర్పివేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను సంఘటన స్థలానికి చెరుకొని నష్టపోయిన పంటను పరిశీలించారు. సుమారు 70 శాతం పంట అగ్నికి ఆహుతయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వీరితో మండల పార్టీ అధ్యక్షులు గాదెల రామారావు, గ్రామపార్టీ అధ్యక్షులు మాదల రంగయ్య, గింజుపల్లి సూర్యనారాయణ, చెంబేటి వెంకటేశ్వరరావు, గుత్తా శంకరరావు, ముత్తయ్య, రంగిశెట్టి దుర్గ, బండ్లమూడి రాంబాబు తదితరులు ఉన్నారు.

సత్యదివ్యాంగులకు భోజనం పంపిణీ


నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సత్య దివ్యాంగులకు అన్నదానం చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

నందిగామ, జనవరి 6, మనంన్యూస్ : నిత్యం పేద ప్రజలకు సేవ చేసే దృక్పధంతో నందిగామ లయన్స్ క్లబ్ ప్రతినిధులు కృషి చేస్తున్నారని, ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, పెన్నులు, అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు తొర్లికొండ సీతారామయ్య, కార్యదర్శి డాక్టర్ కె లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. లయన్స్ నందిగామ మరియు సత్యదివ్యాంగుల సేవ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 50 మంది దివ్యాంగులు మరియు పేదవారికి ఉచితంగా భోజనాన్ని అందచేశారు. ప్రతిరోజు జరిగే అన్నదాన కార్యక్రమంలో భాగంగా 5వ రోజు అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యదివ్యాంగుల సేవకులు జల్లా రవి, రామిరెడ్డి కోటిసూర్యం, అన్నవరపు నాటరాజు, చల్లా వెంకటనరసయ్య, చల్లా గాంధీ, మారం సత్యవతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)
తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)
ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కో సారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)
ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)
ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)
అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)
ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్థాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)
ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)
ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)
ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)
ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)
అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)
పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

సుబాబుల్ కర్ర తక్షణమే కొనుగోలు చేయాలి

- **నందిగామ ఎఎంసి ఎదురుగా రైతులు ధర్నా**
- **రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం**
- **సుబాబులు రైతు ఐక్య కార్యచరణ కమిటీ కన్వీనర్ యార్లగడ్డ జోయ**

నందిగామ,జనవరి 6, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం సుబాబుల్ రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయిందని, మార్కెటింగ్ శాఖ అధికారులు సూచించిన సుబాబుల్ డంపింగ్ కేంద్రల వద్ద సుబాబులు కర్ర కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని, రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా చంద్రబాబు సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహారించడం బాధకరమని, తక్షణమే సుబాబులు కర్ర కొనుగోలు చేయాలని సుబాబులు రైతు ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యార్లగడ్డ జోయ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సుబాబులు కర్ర కొనుగోలు చేయాలని బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద శుక్రవారం సుబాబులు రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ జోయ మాట్లాడుతూ సుబాబులు రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని. మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు సుబాబులు రైతాంగ సమస్యలను పరిష్కరించటంలో చిత్తశుద్ధితో వ్యవహారించాలని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతు సంఘాలతో కలిసి ఉద్యమాలు చేసిన ఉమా, మంత్రి అయ్యాక సుబాబులు రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా మొహం చాటేయటం శోచనీయం అన్నారు. గత ఏడాది వేల టన్నుల్లో కర్ర కొనుగోలు చేస్తే ఈ ఏడాది కనీసం వందల టన్నుల్లో కూడా కర్ర కొనుగోలు చేయకుండా కంపెనీలు దోబూచులాడుతున్నాయని యార్లగడ్డ జోయా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కటారపు గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ఖాసిం, రైతు సంఘాల నాయకులు తుమ్మల నాగేశ్వరరావులు ప్రసంగించారు. అనంతరం యార్డు కార్యదర్శి కె.గోవింద్‌కు వినతి పత్రం అందజేశారు. సుబాబులు కర్ర కొను గోలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతా మని యార్డు కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ కారక్ర మంలో సిపిఎం నాయకులు బుగ్గినేని భాస్కరరా వు, రైతులు నంబూరి సురేష్, శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు వేల్పుల ఏసోబు, పత్తిపాటి శ్రీనివాసరావు, బచ్చలకూర లాజరు, దామోదర్, జాస్తి లోకేశం, రాయప్ప పాల్గోన్నారు.



నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సుబాబులు రైతులు

గత జన్మభూమి అర్జీలు నేటికీ పరిష్కారం కాలేదు

- **టిడిపి కార్యక్రమంలా జన్మభూమి**
- **మైనార్టీ నాయకులు ఎస్ఎం రబ్బానీ**

నందిగామ, జనవరి 6, మనంన్యూస్: జన్మభూమితో ప్రజలకు మేలు చేస్తామంటూ ఊదరగొడుతున్న చంద్రబాబు ప్రభుత్వం నాలుగేళ్ళు గడుస్తున్నా పేదలకు చేసిందేమీ లేదని, జన్మభూమి కమిటీల పేరుతో అర్హులు కానివారికి సైతం సంక్షేమ పథకాలు అందిస్తూ నిజమైన పేదలకు అర్హులకు ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ముస్లిం మైనార్టీ సెల్ పట్టణ కన్వీనర్ ఎస్ఎం రబ్బానీ మండిపడ్డారు. నందిగామ నగర పంచాయతీ పరిధిలోని 6వ వార్డులో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అధికారులను ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో అధికార పార్టీ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదని ఎస్ఎం రబ్బానీ ఆరోపించారు. ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తుంటే తెలుగుదేశం నాయకులు పార్టీ కార్యక్రమాల్లా వ్యవహరిస్తూ అనర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పైరవీలు చేస్తున్నారని అన్నారు.

చంద్రబాబు సర్కారు దేశంలో ఎక్కడా లేని విధంగా జన్మభూమి కమిటీల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, హైకోర్టు జన్మభూమి కమిటీలను రద్దు చేయమని సూచించినా ప్రభుత్వం ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని సంక్షేమ పథరాలు గతంలో తహశీల్దార్, ఎండిఓ, మున్సిపల్ కమిషనర్లకు నిజమైన లబ్ధిదారులకు అందించే అర్హత ఉండేది. ప్రస్థుతం టిడిపి నాయకులే జన్మభూమి కమిటీ ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారని, వారు ఎవరినైతే సూచిస్తారో వారికే సంక్షేమ పథకాలు అందుతున్నాయి తప్ప నిజమైన లబ్ధిదారులకు అందక పోవడం బాధాకరమని ఎస్ఎం రబ్బానీ ఆందోళణ వ్యక్తం చేశారు. జన్మభూమి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమమో లేక టిడిపి కార్యక్రమమో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలనే నెటికీ పరిష్కరించలేదన్నారు. ప్రజాధనాన్ని ఖర్చుచేసి తెలుగుదేశం పార్టీ ప్రచారం నిర్వహించుకుంటున్నారనిఅన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు కాకుండా జన్మ భూమి కమిటీ సభ్యులు సూచించిన వారికి మాత్ర మే కేటాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ సంక్షే మ పథకాల అమలులో జన్మభూమి కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా అర్హులందరికీ అందించాలని కోరారు.



నందిగామలో ముస్లింల శాంతిర్యాలీ

- **ముస్లింలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి**
- **ముస్లిం నియోజకవర్గ పెద్దలు**

నందిగామ, జనవరి 6, మనంన్యూస్: ముస్లింలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని, దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నందిగామ జామియా మస్జిద్ ముతవల్లి మహ్మద్ ఖాజా మొహిద్దీన్, నియోజకవర్గ ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. స్థానిక జామియా మస్జిద్‌లో శనివారం నియోజకవర్గ ముస్లిం మతపెద్దలు, అన్ని మస్‌జిద్‌ల మౌజన్లు, ముతవల్లిల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా దేశంలో ముస్లింపై దాడులు పెరుగుతున్నాయని, వీటిని తక్షణమే అరికట్టేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మతపెద్దలు కోరారు. ఇటీవల రాజమండ్రి లాలాచెరువు సమీపంలో మసీదులో మౌజన్‌గా పని చేస్తున్న షేక్ ఫరూక్‌ను అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన బాధాకరమని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మస్‌జిద్‌ల్లో ఎటువంటి హుండీలు లేకపోయినా దాడులు జరుగుతున్నాయంటే కొందరు దుండగులు కావాలనే మస్‌జిద్‌లపై దాడులు చేస్తున్నారని అనుమానాలు నివృత్తి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా పెద్దమస్‌జిద్ ముతవల్లి మహ్మద్ ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలపై రోజురోజుకు దాడులు జరగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులు జరగడం బాధాకరమని, ఏ ఒక్క మతాన్ని దాడులు చేస్తున్నారని ఆపాదించడం లేదని, భారతదేశం లౌకిక రాజ్యం అని, కులమతాలకు అతీతంగా ఎవరి మతాన్ని వారు గౌరవించుకోవడం ఆచార వ్యవహారాలను పాటించడం సాంప్రదాయం అని ఖాజా మొహిద్దీన్ పేర్కొన్నారు. అనంతరం నందిగామ పట్టణంలో నియోజకవర్గ ముస్లిం మతపెద్దలు, ముతవల్లిలు, మౌజన్‌లు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ ఆర్ఐ ఎస్ సురేష్‌కు ముస్లింలు సోదరులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎంఎఎస్ఎన్‌సి సెక్రటరీ పల్లకొట్టు కరీముల్లా, కరెంటు బాబు, హెచ్‌కె ల్యాబ్ కరీముల్లా, రషీద్, అబ్దుల్‌రౌఫ్, గులామ్, జాని, రహీమ్, షేక్ మీరా, సత్తార్, సిటిఓ బాబు, పఠాన్ బాజి, ఎస్ఎం రబ్బానీ,అమీన్, కరీముల్లా పాల్గొన్నారు.



ముస్లింలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆర్ఐ సురేష్‌కు వినతిపత్రం ఇస్తున్న ముస్లిం నాయకులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి



వింజరంలో మాట్లాడుతున్నా జయమంగళ

కైకలూరు, జనవరి 6, మనం న్యూస్: ప్రజాసమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. 5వ విడత జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా శనివారం కలిదిండి మండలం భాస్కరావుపేట గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కామినేని మాట్లాడుతూ సమస్య ఏదైన ప్రజలు తమ అర్జీలను జన్మభూమి కార్యక్రమంలో ఇవ్వచ్చన్నారు. వృద్దాప్య, వితంతు, దివ్యాంగ పెన్షన్లు, నూతన రేషన్ కార్డ్, గృహనిర్మాణం, ఇంటిస్థలం, గ్యాస్ కనెక్షన్ తదితర సమస్యలపై తమ అర్జీలు అధికారులకు అందచేయవచ్చాన్నారు. పేదల సమస్యలను పరిష్కరించెందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వాటిని పరిష్కరించేవాడే ప్రజా ప్రతినిధని అన్నారు. రైతంగానికి సకాలంలో నీరు అందించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ సీజన్‌లో కృష్ణానదిలో ఆశించినమేర నీటిలభ్యత లేనప్పటికి పట్టిసీమద్వారా సకాలంలో నీరందించామన్నారు. పట్టిసీమ ద్వారా వచ్చిన నీటి వలన ఈ ప్రాంతంలో సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదురవలేదన్నారు. దీనిలో భాగంగా స్త్రీ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించి ప్రజలకు చంద్రన్న కానుక పంపిణీచేశారు. అదేవిదంగా కైకలూరు మండలం వింజరం, మండవల్లి మండలం నందిగామలంక, పెనుమాకలంక ఇంగిలిపాకలంక గ్రామాల్లో జరిగిన జన్మభూమి మావూరు కార్రయకమాలు జరిగియి. కార్యక్రమంలో కైకలూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, పలువురు టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన డా|| ప్రవీణ్

కర్లపాలెం రూరల్, జనవరి 6, మనంన్యూస్: కర్లపాలెం మండలం కేంద్రం కర్లపాలెంలోని తన వైద్యశాలలో కడుపులో కనితతో బాధపడుతున్న ఒక గృహిణినికి తన వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్ చేసి మానవత్వం చాటుకున్నారు. డా||ప్రవీణ్ వివరాలలోకి వెలితే బాపట్ల పట్టణంల త్యాగరాయనగర్‌కు చెందిన షేక్. ఆషాబీబీ కడుపు నొప్పితో తీవ్రంగా బాధపడుతూ చికిత్స నిమిత్తం డా|| పవీణ్ వద్దకు వెల్లింది. ఆయన పరిక్షలు చేసి స్కానింగ్ ద్వారా కడుపులో కణితి ఉందని,చెప్పారు. చేతిలో చిల్లిగవ్వ లేదయా అంటూ కన్నీరు మున్నిరైన ఆషాబీబీని వోదార్చి డా|| ప్రవీణ్ ఉచితంగా ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్నా ముస్లీం సంక్షేమ సంఘం నియోజకవర్గ కమిటీ నాయకులు భాదితురాలికి అవసరమైన మందుల ఖర్చు నిమిత్తం నగదు చెక్కు అందజేశారు. కమిటి నియోజకవర్గ అధ్యక్షుడు దిలీప్ మాట్లాడుతూ ఆషాబీబీకి డా|| ప్రవీణ్ ఉచితంగా ఆపరేషన్ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నరని అభినందించారు. కార్యక్రమంలో ముస్లీం సంక్షేమ సంఘం కమిటీ నాయకులు షేక్. నయీం, హనీఫ్, రఫీ,ఖాన్, షేక్ శుకూర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్ధులు క్రమశిక్షణతో చదవాలి

కర్లపాలెంరూరల్, జనవరి 6 మనంన్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలిని ఎం.ఇ.ఓ. మనోరంజనీ అన్నారు. కర్లపాలెంలోని శ్రీభార్గవి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ సభలకు ఆమె మఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆధ్యాత్మిక పోటీల్లో భార్గవి పాఠశాల విద్యార్థులు బహుమతులను గెలుచుకోవటం అభినందనీయం అన్నారు. పోటీలలో గెలుపొందినవారికి మనోరంజననీ నగదు బహుమతులను అందజేశారు. అనంతరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు పి. సుబ్బారావు, ఉపాధ్యాయులు, పద్మజ,లక్ష్మీ,సునీత,వెంకట కృష్ణ,సుధారాణి సుమనీ పాల్గొన్నారు.

ప్రజల మేలుకే పథకాలు



నందిగామ నగర పంచాయతీ 11వ వార్డు జన్మభూమిలో మ్యాజిక్‌షోను ప్రదర్శిస్తున్న మెజీషియన్

- **జన్మభూమిలో తక్షణమే ప్రజల సమస్యలు పరిష్కారం**
- **ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఆర్డీఓ ఎస్ హరీష్**

నందిగామ, జనవరి 6, మనంన్యూస్: ప్రభుత్వం ప్రజలకు మేలు చేసేందుకు 42 సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని, ప్రధానంగా చంద్రబాబు సర్కారు కుటుంబ వికాసం, సమాజ వికాసంతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఆర్డీఓ ఎస్ హరీష్‌లు పేర్కొన్నారు. నందిగామ నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరీష్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం అన్ని విధాల చేయూతనందిస్తుందని, ప్రధానంగా ఆహారభద్రత భీమా వ్యక్తిగత భద్రతపై దృష్టి సారించి వాటిని అందించేందుకు చర్యలు చేపడుతుందని ఆర్డీఓ హరీష్ అన్నారు. జన్మభూమిలో ఎన్నిసార్లు అర్జీ చేసుకున్నా తమకు రేషన్ కార్డు ఇవ్వడం లేదని ఓ మహిళ ఆర్డీఓకు చెప్పడంతో స్పందించిన ఆర్డీఓ ఎస్ హరీష్ తక్షణమే మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ జన్మభూమిలో అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్‌కార్డులు, మరుగుదొడ్లు, ఇళ్ళు, ఇళ్ళస్థలాలు, ఫెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆనందంగా ఉండేందుకు ప్రతి పండుగకు చంద్రన్న కానుక అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడికే దక్కుతుందని, చంద్రబాబు సర్కారు దేశంలోనే ప్రప్రథమంగా కుటుంబానికి భరోసా కల్పించేందుకు చంద్రన్న భీమా పథకం ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జన్మ భూమి సందర్భంగా నిర్వహించిన మ్యాజిక్ షో పలువురిని ఆకట్టుకుంది.



జన్మభూమిలో సామూహిక సీమంతాల్లో మహిళలను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,

అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి ఎమ్మెల్యే సౌమ్య, ఆర్డీఓ హరీష్‌లు ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశిరావు, ఎ ఎం సి ఛైర్మన్ చిరుమామిళ్ళ శ్రీనివాస రావు (బుజ్జి), జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ రాట కొండ కోటేశ్వర రావు, మున్సిపల్ ఛైర్మన్ వై పద్మావతి, వైస్‌ఛైర్మన్ వడ్డెల్లి అశోక కుమారి, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటరమణ, కౌన్సిలర్లు ఏచూరి రామకృష్ణ, సరికొండ రవీంద్రరాజు, కో ఆప్షన్ సభ్యులు ఖాజా, గోపు పూర్ణ, మాజీ ఉపసర్పంచ్ షేక్ ఖాజా, సయ్యద్ ఇబ్రహీం, మున్సిపల్ ఎఇ బి రామకృష్ణ, కరీముల్లా, పార్టీ నాయకులు, అధికారులు, వైద్యశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీ.వి

వినుకొండ, జనవరి 06, మనం న్యూస్: పట్టణంలోని 13వ వార్డులో జన్మభూమి మా ఊరు కార్యక్రమం శనివారం జరిగింది. మున్సిపల్ కమీషనర్ డి. రవీంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు ఎక్కడుంటే అక్కడ శివశక్తి ఆంజనేయులు ఉంటారని, అత్యధిక నిధులు నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నానని, ఇటువంటి ఎన్ని నిధులు తీసుకువచ్చినా, మీ రుణం తీర్చుకోలేనని జన్మభూమి అభివృద్ధికి పనిచేస్తున్నానని, అందుకు సహకరిస్తున్న వినుకొండ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. అనంతరం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ఛైర్ పర్సన్ సమీరా షమీమ్‌ఖాన్, వార్డు కౌన్సిలర్ సింగంశెట్టి ఉమా మహేశ్వరి బాలగురవయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు సౌదాగర్ జానీబాషా, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వో, మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కలెక్టర్

రూరల్ అర్బన్‌గా

నూజెండ్ల మండలం ఎంపిక

- **కలెక్టర్ శశిధర్**

నూజెండ్ల, జనవరి 06, మనం న్యూస్: రూ అర్బన్‌గా నూజెండ్ల మండలం ఎంపిక కావటం జరిగిందని, పట్టణ ప్రాంతాలలోని వసతులు గ్రామీణ ప్రాంతాలలో కల్పించటం కోసం నూజెండ్ల మండలం ఎంపిక చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు హజరయ్యారు. గ్రామంలో విద్యార్థులు ఆయనకు స్వాగతం పలకగా పలు స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. సర్పంచ్ బాలపేరిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జన్మభూమి ప్రతిజ్ఞతో, తహశీల్దార్ పద్మావతి సియం సందేశాన్ని వినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశిధర్ మాట్లాడుతూ రూ అర్బన్ మండలంగా నూజెండ్ల ఎంపిక కావటానికి ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు కృషి అభినందనీయం అన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో నూజెండ్ల మండల రూపురేఖలు మారనున్నాయన్నారు.

నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండుగ వేడుకల మధ్య పది రోజుల పాటు గ్రామాలలో మా ఊరు పండగ కార్యక్రమం జరిపేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు, మహిళలకు, రైతులకు, ప్రజలకు సంబంధించిన సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. మండలంలోని ఈనామ్, అగ్రహార భూముల సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం చిన్నారులకు భోగిపండ్లతో అక్షరాభ్యాసం చేసి, సామూహిక సీమంతం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం



- **ఉన్నత విద్యాశాఖ ఛైర్మన్ విజయరాజు**

విజయవాడ, మనంన్యూస్: విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, తన వార్షిక బడ్జెట్‌లో 13.65శాతాన్ని విద్యారంగానికి కేటాయించిందని రాష్ట్ర ఉన్నతవిద్యాశాఖ ఛైర్మన్ ఎస్. విజయరాజు అన్నారు. మేరిస్టెల్లా కళా శాలలో నిర్వహించిన జన్మ భూమి–మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గదులకే పరిమిత కాకుండా, సమాజంతో, ముఖ్యంతో గ్రామాల ప్రజలతో అనుసంధానమై, వారికి ఓడీఎఫ్, శానిటేషన్, వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్రప్రభుత్వం విద్యారంగానికి 3.71 శాతం నిధులు కేటాయిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం 13.65శాతం నిధులు కేటాయించందని గుర్తు చేశారు. అలాగే యువత కోసం అనేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు పరుస్తోందని వివరించారు.